


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

March 17 - 23, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 110 | పేజీలు : 6


## ఇండియా- అమెరికా బంధానికి

# వారధి ఆంధ్రవిశ్వవిద్యాలయం

- ఏయూ అమెరికన్ కార్నర్ ఇందుకు వేదికగా నిలుస్తోంది
- ఏయూ వీసీ ఆచార్య పప్రాదరెడ్డి వెల్లడి
- ఏయూను సందర్శించిన యూఎస్ సైనికులు
- వీసీ, రిజిస్ట్రార్‌లతో ప్రత్యేక భేటీ
- అమెరికన్ కార్నర్ ఆవరణంలో వాల్ పెయింట్
- ఏయూ సందర్శనపై ఆనందోత్సాహం








వివరాలు 2లో

# దేశ భవితను మార్చగల సత్తా యువత సొంతం

**ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ దినోత్సవంలో వీసీ**



**ఏయూ న్యూస్, మార్చి :** దేశ భవితను మార్చే సత్తా యువత సొంతమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తిచేసిన తరువాత వాస్తవిక సమాజం విసిరే సవాళ్లకు సిద్ధం కావాలని సూచించారు. మార్కులు, ర్యాంకులు ప్రధానమేనని, అయితే అదే సమయంలో సమాజంతో సమన్వయం చేసుకుంటూ పనిచేయడం ఎంతో అవసరమన్నారు. కొన్ని సందర్భాలలో అపజయాలు ఎదురవుతాయని వాటిని కూడా అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంటుందన్నారు. చేసే పనిపై ఏకాగ్రత కలిగి ఉండటం,

**తరువాయి 3లో**



## యార్లగడ్డకు

# వీసీ అభినందనలు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగం గౌరవ ఆచార్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌కు వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అభినందనలు తెలిపారు. ఆచార్య యార్లగడ్డ ఇంటలెక్చువల్ ఆఫ్ ది ఇయర్ 2024 పురస్కారాన్ని ఇటీవల ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. రిఫాసిమెంటో ఇంటర్నేషనల్ సంస్థ బోర్డ్ ఆఫ్ ఎడిటర్స్ ఈ పురస్కారాన్ని ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌కి అందజేసింది. ఈ సందర్భంగా ఇటీవల ఆయన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డిని ఆయని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదగా ఈ వార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆయనకు అభినందనలు తెలిపారు. ఏయూ ఆచార్యులు సాధించే పురస్కారాలు, అవార్డులు వర్సిటీకి ప్రతిష్టను అందిస్తాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పురష్కారాలు సాధించాలని కాంక్షించారు.

# ఇండియా- అమెరికా బంధానికి వారధి ఆంధ్రవిశ్వవిద్యాలయం



**ఏయూ న్యూస్, మార్చి :** ఇండియా – అమెరికా బంధానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం వారధిగా నిలుస్తుందని ఇందుకు ఏయూలో ఏర్పాటు చేసిన అమెరికన్ కార్నర్ వేదికని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. అమెరికాకు చెందిన సైనికుల బృందం ఇటీవల ఏయూని సందర్శించింది. తొలుతా ఈ బృందాన్ని ఏయూ ఎన్‌సిసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతించారు. ముందుగా వర్సిటీ పరిపాలనా భవనంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డితో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో ఈ బృంద ప్రతినిధులు యుఎస్ నేవీ కెప్టెన్ కమాండింగ్ ఆఫీసర్, ఎస్ఎస్ఎస్ సోమిర్‌సెట్ (ఎల్‌పిడి 25), కెప్టెన్ మిచెల్ సి.బ్రాండ్ తదితరులు సమావేశమయ్యారు. అనంతరం అకడమిక్ సెనేట్ మందిరంలో వీసీ, రిజిస్ట్రార్లు వీరితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమెరికా నావికాదళ సిబ్బందిని ఉద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ప్రసంగించారు. ఏయూలో అంతర్జాతీయంగా ఒక మల్టీడిసిప్లీనరీ విశ్వవిద్యాలయంగా నిలుస్తుందన్నారు. క్రీడలు, యోగా, సైకాలజీ, సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ వంటి వైవిధ్యత కలిగిన విభాగాలు వర్సిటీలో ఉన్నాయన్నారు. దేశంలో రక్షణ రంగాలకు విద్యపరంగా సేవలు అందిస్తున్న వర్సిటీగా ఏయూ పేరుగాంచిందని వారికి వివరించారు. వైవిధ్యతను తాము స్వాగతిస్తామని, యుఎస్ సైనికులు ఏయూతో తమ ఆలోచనలను పంచుకోవాలని కోరారు. యూఎస్‌తో మంచి స్నేహాన్ని తాము కోరుకుంటున్నామని వెల్లడించిన వీసీ ప్రసాదరెడ్డి వర్సిటీలో ఏర్పాటు చేసిన అమెరికన్ కార్నర్ ఇండియా- యూఎస్ మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. భారతీయ యువతను యూఎస్‌తో బాగస్వాములను చేసేందుకు ప్రత్యేక కృషి జరుగుతుందన్నారు. అనేక అంశాలపై ఇండియా, యూఎస్ భాగస్వామ్యంతో అంతర్జాల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం భారత దేశంలో త్రివిధ దళాల ఉద్యోగులకు ఉన్నత విద్యను చేరువ చేసే దిశగా ఏయూ పనిచేస్తోందని వెల్లడించిన వీసీ భవిష్యత్తులో విదేశీ సైనికులకు సైతం సాంకేతికతతో కూడిన ఉన్నత విద్య అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.

అమెరికా నావికాదళం కమాండింగ్ ఆఫీసర్ మిచెల్ సి.బ్రాండ్ మాట్లాడుతూ సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుగాంచిన విశాఖ నగరం తమకు ఎంతో నచ్చిందన్నారు.



సముద్రతీరం, ఎత్తైన కొండలు కలిగిన ఈ ప్రాంతం అత్యంత సుందరంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతిని తాము నేర్చుకుంటున్నామన్నారు. విభిన్న విభాగాల సేవలతో అంతర్జాతీయంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఖ్యాతి పొందుతుందన్నారు. ఏయూలోని అమెరికన్ కార్నర్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.

### ఉత్సాహంగా సాగిన.. ఏయూ సందర్శన..

ఆమెరికా సైనికుల పర్యటన వర్సిటీలో ఆధ్యాంతం ఉత్సాహం జరిగింది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌లతో భేటీ అనంతరం ఈ సైనికుల బృందం ఏయూలోని అమెరికన్ కార్నర్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా అక్కడ ఏయూ విద్యార్థులతో పలువురు నావికాదళ అధికారులు ముచ్చటించారు. ఏయూ ఎన్‌సీసీ విద్యార్థులతో వారి సైనిక అనుభవాలను పంచుకున్నారు. దీంతో పాటు అమెరికన్ కార్నర్ సమీపంలో వాల్ ఫెయింట్, మొక్కలు నాటే కార్యక్రమంలో సైనికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సాహంగా మొక్కలు నాటడంతో పాటు ఇండియా– అమెరికా బంధాన్ని చాటే విధంగా వాల్ పెయింట్ వేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, అమెరికన్ దౌత్య కార్యాలయం అధికారి జో క్రిష్టోఫర్ , ఏయూ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ ఆచార్య విజయమోహన్, ఆచార్య యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం



**ఏయూ న్యూస్, మార్చి;** అటవీ వైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం అందరిపైనా ఉందని ఎస్ ఇండియా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య ఎస్.హర శ్రీరాములు అన్నారు. ఇటీవల ఏయూ వృక్షశాస్త్ర విభాగంలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ప్రత్యేక ప్రసంగం చేశారు. విద్యార్థులకు అడవుల ప్రాధాన్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్రను వివరించారు. అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించే దిశగా యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు. విభాగాధిపతి ఆచార్య డి.సంధ్య దీపిక, ఆచార్య బి.సుజాత, ఆచార్య పి.కె.రత్నకు మార్, ఆచార్య ఎస్.బి.వడాల్, డాక్టర్ పి.బలరామ స్వామి యాదవ్, డాక్టర్. సంధ్యశ్రీ. పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎర్త్ అవర్‌పై ప్రచారం

ఈ నెల 23వ తేదీ రాత్రి 8.30 నుంచి 9.30 గంటల వరకు ఎర్త్ అవర్‌ని పాటించి విజయవంతం చేయాలని వరల్డ్ వైడ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ప్రోగ్రాం అధికారి హని సెలజ్ అన్నారు. ఇటీవల ఏయూ సోషల్ వర్క్ విభాగం విద్యార్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆటవీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా హని సెలజ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నగరాలలో ఒక గంట సమయం విద్యుత్ ఉపకరణాల వినియోగం నిలిపివేయాలని సూచించారు. తద్వారా కర్బన ఉద్గారాల సంఖ్య తగ్గించడం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంపై ఢిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నంలో పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, ఏయూ సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య హరనాథ్, పలువురు వర్సిటీ ఆచార్యులు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏయూ లుక్స్

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com



# ఈ వారం డాక్టరేట్లు

## అనిల్‌కుమార్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి గోన అనిల్‌కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ కంప్యూటర్ సైన్స్ , సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో 'డిటెక్షన్ అండ్ క్యార్టరైజషన్ ఆఫ్ ఎమ్ ఆర్ బ్రెయిన్ ఇమేజెస్ యూజింగ్ హైబ్రిడ్ వెవలెట్ ట్రాన్స్‌ఫామ్ అండ్ ఆప్టమైజిడ్ క్లస్టరింగ్ విత్ షాప్ట ఆల్‌గోరిథిమ్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో అనిల్‌కుమార్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.వెంకటరావు , ఆచార్య ఎన్.వి.ఇ.ఎస్. మూర్తి పర్యవేక్షణలో అనిల్‌కుమార్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు అనిల్‌కుమార్ కు అభినందనలు తెలియజేశారు.



## మరికంటి శిరీషకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని మరికంటి శిరీషకి డాక్టరేట్ లభించింది. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని సోషల్ వర్క్ విభాగంలో జీవీఎంసీ సానిటేషన్ విభాగంలో కార్మికుల పనివిధానం, అనారోగ్యలు తదితర అంశాలపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో మరికంటి శిరీష ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య టి.శోభశ్రీ పర్యవేక్షణలో మరికంటి శిరీష పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు శిరీష కు అభినందనలు తెలియజేశారు.

## రమా సత్య సందీప్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి తాతా శ్రీనివాస రమా సత్య సందీప్ కు డాక్టరేట్ లభించింది. ఏయూ సైన్స్ కళాశాల బయోటెక్నాలజీ విభాగంలో 'మాలిక్యులర్, ఫిజిలాజికల్ క్యారక్టరైజేషన్ ఆఫ్ డ్రాట్ స్ట్రెస్ రిలేటెడ్ ట్రాన్స్క్రిప్షన్ ఫ్యాక్టర్స్ అండ్ ఇన్ సిలికో ఎనాలసిస్ ఫర్ క్రిస్పర్/సీఏఎస్9 మీడియేటెడ్ జినోమ్ ఎడిటింగ్ ఇన్ రైస్' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో తాతా శ్రీనివాస రమా సత్య సందీప్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య జి.సుధాకర్ పర్యవేక్షణలో తాతా శ్రీనివాస రమా సత్య సందీప్ కు పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు తాతా శ్రీనివాస రమా సత్య సందీప్ కు అభినందనలు తెలియజేశారు.

# సదస్సు సావనీర్ ఆవిష్కరించిన వీసీ



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జాగ్రఫీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అర్బన్ డెవలప్మెంట్, ఎన్విరాన్మెంట్ ఇన్ 21 సెంచురీ – ఇమ్యాస్ అండ్ ఛాలెంజెస్ సదస్సు సావనీర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. ఇటీవల విభాగం ఆధ్వర్యంలో ఐసిఎస్ఎస్ఆర్ సహకారంతో ఈ రెండురోజుల సదస్సును నిర్వహించారు. ఈ రెండు రోజుల సదస్సులో భాగంగా భూవిజ్ఞాన శాస్త్ర ఆచార్యులు, శాస్త్రవేత్తలు ప్రసంగాలు పుస్తకంలో ప్రచురించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య టి.వి.కృష్ణ, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆచార్య హేమమాలిని, పి.సునీత, అనూజ టిగ్గ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## గ్లోబల్ రీ సైక్లింగ్ డే నిర్వహణలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, మార్చి :** వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గ్లోబల్ రీ సైక్లింగ్ డేని పురస్కరించుకుని ఏయూ విద్య విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో వ్యర్థాల నిర్వహణ సైతం ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. విభిన్న రూపాలలో నిత్యం మనం వాతావరణంలో విడుదల చేస్తున్న వ్యర్థాలను ఒక ప్రత్యేక విధానంలో రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో వీటిపై విస్తృత అవగాహన పెంచాలని సూచించారు. ఈ సంద్భంగా విద్యార్థులు స్వయంగా తీర్చిదిద్దిన ప్లకార్డులను చూసి అభినందించారు. పుడమిని పరిరక్షించు కోవడంలో వ్యర్థాల సమర్ధ నిర్వహణ ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, నిర్వహణకు ప్రత్యేక విధానాన్ని అవలంభించడం జరుగుతుందన్నారు. వర్సిటీలో ఏర్పడే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేక విధానంలో సేకరించడం జరుగుతుందన్నారు. దీనిని నగరానికి చెందిన ఎంఎస్ఎంఈ ఎలక్ట్రో ప్రో సంస్థ సహకారంతో శాస్త్రీయ విధానంలో వీటిని రీసైకిల్ చేయడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించడంతో పాటు వాటిని రీసైకిల్ చేసే విధంగా సహకారం అందించడం సైతం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య డి.నాగ రాజ కుమారి, విభాగ బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# దేశ భవితను మార్చగల సత్తా యువత సొంతం

▶▶ మొదటి పేజీ తరువాయి

కష్టించే తత్వం ఎంతో అవసరమన్నారు. సృజనాత్మకంగా ఆలోచనలు చేయడం, నిత్యనూతనత్వం తో పనిచేయడం ఆలవాటు చేసుకోవాలన్నారు. మానసికంగా, శారీరకంగా ధృఢంగా తయారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషన రావు, విభాగాధిపతి ఆచార్య ఆచార్య పి.మల్లికార్జున రావు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# నైపుణ్యంతో బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి



**ఏయూ న్యూస్, మార్చి :** ఆధునిక నైపుణ్యం, శాస్త్రీయతతో బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పీవీజిడడీ ప్రసాదరెడ్డి అన్నారు. ఇటీవల ఆంధ్రాయూనివర్సిటీ అనుబంధ గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో వీసీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, పట్టాలు ప్రధానం వేశారు. విద్యార్థులు భవిష్యత్ ఆధుకతకు అనుగుణంగా విజ్ఞానాన్ని, అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ఉపాధ్యక్షులు ఆచార్య దక్షిణా పూర్తి మాట్లాడుతూ కళాశాల సాదించిన ప్రగతిని వివరించారు. 2018-21 పీజీలో 263 మంది 2022లో విద్యార్థులకు 875 మంది గ్రాడ్యుయేట్ విద్బార్డులు మంది 145 ముంది టాపర్లుకు ప్రశంసా పత్రాలు అందించినట్లు తెలిపారు. ఆచార్య దక్షిణామూర్తి, ఆచార్య ప్రసాద్, ఆచార్య బాలసూహన్బాన్ ఆచార్య పి.వినయ్ ఆచార్య ప్రగడ రాజగణపతి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలను రూపుమాపాలి

**ఏయూ న్యూస్, మార్చి :** సమాజంలో అసమానతలను రూపుమాపాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ ఆధ్వర్యంలో 'అండర్ స్టాండింగ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇన్ ఇండియా-ఎమర్సింగ్ ఛాలెంజెస్ ఇన్ సోషల్ ఇంక్లూజన్' అంశంపై నిర్వహించిన రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ దేశంలో కులం ప్రజలను విభజిస్తూ వేరుచేస్తోందన్నారు. కుల ఆధారంగా జరిగే విభజనలు సమాజంలో అసమానతలకు దారితీస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిప్రాయ పడ్డారని వివరించారు. కుల వివక్షలేని సమాజం దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలన్నారు. ఏయూ ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ సమాజంలో సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ కుల



అసమానతలను రూపుమాపడం ఎంతో అవసరమని , ఈ దిశగా కేంద్రం కృషిచేయాలని సూచించారు. అనంతరం ఆచార్య వై.చిన్నారావు, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.సుబ్బారావు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.బాబా వలి, డాక్టర్ బి.శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రం తరపున అతిధులను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు.

# నీటివనరులతోనే భూమిపై జీవం మనుగడ

**ధరిత్రి గంటను అందరూ జయప్రదం చేయండి**

**ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు**



**ఏయూ న్యూస్, మార్చి :** నీరు వనరులతోనే భూమిపై జీవం మనుగడ సాధ్యమైందని ఏయూ సైన్స్ కాలేజీ. ప్రిన్స్ పాల్ కె శ్రీనివాసరావు అన్నారు . ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో సిఫా ట్రస్ట్, సైకాలజీ విభాగం సంయుక్తంగా జలవనరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శనివారం ఒక గంట రాత్రి 8.30 నుండి 9.30 వరకూ విద్యుత్తు ఆపి ధరిత్రి గంటను జయప్రదం చేయాలని విద్యార్థులకు సూచించారు. భూగోళం మీద ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉప్పు నీరే ఉందన్నారు. ఇందులో 97 శాతం సముద్రాల్లో ఉండగా, మిగితాది నదులు, చెరువుల్లో ఉందన్నారు. త్రాగడానికి ఉపయోగ పడే జలాలు కేవలం ఒక శాతం మాత్రమే ఉన్నాయి. అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదుల్లో, మిగితా 0.12 శాతం భూగర్భ జలాలు. అంటే ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3శాతం ఉపయోగపడే నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. ఈ వనరులే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్ల మంది దాహాన్ని, ఇతర అవసరాలను తీరుస్తున్నాయన్నారు. ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ ఎ.జె.సాల్మన్ రాజు మాట్లాడుతూ జల వనరులు కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి మీద ఉందన్నారు. జలమే జీవనాధారం అనే అంశం ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎంవీఆర్ రాజు, అకడమిక్ స్టాఫ్ కాలేజ్ గౌరవ ప్రొఫెసర్ ఎన్ఎడి పాల్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఓ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, సిఫా ట్రస్ట్ డైరెక్టర్ డాక్టర్ శశిప్రభ, సంస్థ ప్రతినిధులు రామలక్ష్మి, ప్రసాద్, వైఆర్‌జి కేర్ సంస్థ ప్రతినిధి సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి మొక్కలు నాటారు.

# బయోటెక్నాలజీలో పారిశ్రామిక అనుసంధానం పెరగాలి




**ఏయూ న్యూస్, మార్చి :** బయో టెక్నాలజీ రంగంలో పారిశ్రామిక అనుసంధానం మరింత పెరగాల్సిన అవసరముందని ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు అన్నారు. ఏయూ బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో ఎక్సోసోమ్స్ అండ్ సెల్-ఇమేజింగ్ వర్కుప్లో అంశంపై నిర్వహించిన వర్కుషాపు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్యం, సరికొత్త ఆవిష్కరణల దిశగా ప్రోత్సాహానికి పారిశ్రామిక అనుసంధానం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా ఏయూ బయోటెక్నాలజీ విభాగం కృషిచేయాలని ఆయన సూచించారు. జనరల్ మేనేజర్ బయోసైన్సస్ డివిజన్ జయ భారత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బయోటెక్నాలజీ సాంకేతికతలో అంతర్జాతీయంగా విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. 1993 సమయంలో బయోటెక్నాలజీలో గ్రేడ్యుషన్ అంటే కేవలం టీచింగ్‌లో స్థిరపడే అంశంగానే ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా ఈ రంగానికి మంచి ప్రాధాన్యత ఉండటంతో పాటు విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అంతర్జాతీయంగా ఏటా ఈ రంగంలో1.4 బిలియన్ డాలర్స్ పెట్టుబడులు జరుగుతుంటే 44 బిలియన్ డాలర్స్ రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. ఎన్విరాన్‌మెంట్ ఏక్స్‌ప్లో అద్భుతమైన ఆవిష్కరణలకు ఈ రంగం కేంద్రంగా ఉందన్నారు. సముద్ర, వాతావరణ మార్పులతో పాటు జీన్ మానిటరింగ్ టూల్స్‌లో సరికొత్త సాంకేతికత అందుబాటులోకి రావడంతో పాటు పెద్ద ఎత్తున ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. ఈ సాంకేతికతను సైన్స్ విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులు విశ్లేషణాత్మక శాస్త్రీయ దృక్ఫధాన్ని కలిగివుండటంతో పాటు పరిశోధనలు నూతన ఐడియాలజీ, ఆవిష్కరణలు దిశగా ముందుకు సాగాలన్నారు. తొలుతా వర్కుషాపు కన్వీనర్ ఆచార్య పీఎస్‌పీ ధనుంజయ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావుతో కలిసి అతిధులు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను కలిశారు. ఈ సందర్భంగా వీసీ వక్తలు జయభారత్‌రెడ్డి, డాక్టర్ సి.కల్యాణ, డాక్టర్ చాణక్య నగూర్‌లతో మాట్లాడుతూ ఏయూతో పారిశ్రామిక అనుబంధానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన కంపనీలు ప్రతినిధులు వర్సిటీలో బయో ఇంకుబేషన్ సెంటర్‌తో పాటు పారిశ్రామిక అనుసంధానం ఎంఓయూలు దిశగా కృషిచేస్తామని వీసీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కుషాపు కన్వీనర్ ఆచార్య ధనుంజయ్‌తో పాటు బయోటెక్నాలజీ విభాగాధిపతి ఆచార్య వి.లక్ష్మీ పాల్గొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు హాజరయ్యారు.





## ఏయూ దూర్యవిద్య ద్వారా
# మరింత నాణ్యత అందించాలి



**ఏయూ న్యూస్, మార్చి :** దూరవిద్యలో అందించే కోర్సులు, నిర్వహణలో రాజీ పడకుండా విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేయడానికి కృషి చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. శనివారం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో దూరవిద్యలో సంస్కరణలు అంశంపై నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల నిర్వాహకులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ సరైన దిశలో చేసే సంస్కరణలు భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. అప్రంటిస్, ఎంటర్‌ప్యూనర్‌షిప్ దిశగా యువతను నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగంలో పనిచేస్తున్న వారంతా సేవా దృక్పథంతో నడచుకోవాలని సూచించారు. పారదర్శకత, నిజాయితీని తాము గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. కేంద్రం సంచాలకుడు ఆచార్య కె.విశ్వేస్వరరావు మాట్లాడుతూ పరీక్షల్లో ఓఎంఆర్ జవాబు ప్రశ్నాపత్రాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. నాణ్యతను నిరంతరం మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాలని కళాశాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఎస్‌డిఈ అసోసియేట్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా దూరవిద్య కేంద్రం ఆచార్యుడు జయరామ్ రచించిన పుస్తకాలను వీసీ ఆవిష్కరించారు.



## ఏయూ స్టాటిస్టిక్స్ విభాగంలో
# సెమినార్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్రాటస్టిక్స్ విభాగంలో అమెరికా నార్ఫోక్‌లోని విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ ప్రోగ్రాం డైరెక్టర్ ఆచార్య చాగంటి ఎన్.రావు ప్రసంగించారు. సంక్షిప్తమైన గణాంక భావనలను విశదీకరించారు. ముఖ్యంగా తప్పిపోయిన విమానాల కోసం అన్వేషణ, అంతరిక్ష నౌక ఛాలెంజర్ విపత్తు తదితర విషయాలను విద్యార్థులకు వరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా విభాగ ఆచార్యులు ఆయన్ని సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి పాల్గొన్నారు.

# వ్యవసాయంలో ఏఐ సాంకేతికతపై దృష్టిసారించాలి





**ఏయూ న్యూస్, మార్చి :** వ్యవసాయ రంగంలో ఆర్టిఫీషియల్ సాంకేతికత (ఏఐ) ఉపయోగాలపై అమెరికాలో స్థిరపడిన డాక్టర్ అభిరామ్ సరస్వతి అవగాహన కల్పించారు. ఇటీవల ఏయూ జువాలజీ విభాగంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత దేశంగా ఉందన్నారు. దేశంలోని 70 శాతం వరకు జనాభా వ్యవసాయ రంగాన్ని జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ రంగంలో పెద్ద ఎత్తున విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. పెరుగు తున్న సాంకేతిక పరిజ్ఞానానిని అనుగుణంగా వ్యవసాయ రంగంలో మార్పులు చేయాల్సిన అవసరముందన్నారు. ఏఐ టెక్నాలజీని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేసే విధంగా యువత ముందుకు సాగాలని సూచించారు. డేటా సైన్స్ రంగంలో అవకాశాలను వివరించారు. టీ కాబ్స్–ఈ నిర్వాహకులు డాక్టర్ వై.రవికిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, జువాలజీ విభాగాధిపతి ఆచార్య ఎ పి.జానకీరామ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా అభిరామ్ సరస్వతిని వర్సిటీ తరపున వారు సత్కరించారు.

# డాక్‌యార్డ్‌లో ఏయూ విద్యార్థులు ఇంటర్న్‌షిప్






**ఏయూ న్యూస్, మార్చి :** నావల్ డాక్‌యార్డ్‌లో ఏయూకు చెందిన 12 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్ పూర్తి చేశారు. ఫిబ్రవరి 14 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరిగిన ఇంటర్న్‌షిప్ పూర్తిచేయడంతో పాటు డాక్‌యార్డ్ నుంచి సర్టిఫికెట్లు కూడా అందుకున్నారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై డాక్‌యార్డ్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు డాక్‌యార్డ్ ఫంక్షనింగ్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. నావల్ డాక్‌యార్డ్ మేనేజర్(హెచ్‌ఎర్) కండోర్ సంజయ్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసి అభినందించారు. ఇనుస్ట్రమెంటేషన్ విభాగ విద్యార్థి శ్రీరామ్ ప్రణీంద్ర శ్రీసాయి బెస్ట్ ఇంటర్న్‌షిప్ సర్టిపికెట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి. మల్లికార్జునరావు, ఆచార్య కె.రాంజీ, ఆచార్య ప్రసాద్ సమన్వయకర్త ఆచార్య గిరిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ సాహితీ సంస్థ బ్రోచర్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, మార్చి :** ప్రముఖ వైద్యుడు, కవి, రచయిత, అనువాదకుడు డాక్టర్ రాచకొండ నరసింహశర్మ నెలకొల్పిన రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ బ్రోచర్ ను ఆంధ్ర విశ్వవిద్యాలయం టి. ఎల్. యన్. సభా మందిరంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహారావు, తెలుగు శాఖ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డాక్టర్ అయ్యగారి సీతారత్నం, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ద్వితీయ భాషల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ పీ. కె. జయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిలారి నాయుడు, కృష్ణా యూనివర్సిటీ ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు. నరసింహారావు మాట్లాడుతూ వందేళ్ళ వయసులో సాహిత్య రచనలు చేస్తూ, సాహిత్యకారులను ప్రోత్సహించడం అభినందనీయమని నరసింహశర్మ సేవలను కొనియాడారు. సీతారత్నం మాట్లాడుతూ శతాధిక ఆంగ్ల కవులను తెలుగువారికి పరిచయం చేసిన ఘనత నరసింహ శర్మ గారికి దక్కిందని పేర్కొన్నారు. సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గౌరీ నాయుడు మాట్లాడుతూ సాహిత్య రచనలు చేస్తున్న కవులను, రచయితలను, కళాకారులను ప్రోత్సహించడంతో పాటు, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధ్యాపకురాలు పి.కె. జయలక్ష్మి రాచకొండ నరసింహశర్మ అనువాద రంగంలో చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధినేత చిట్టెన్ రాజు, తెలుగు మల్లి సాహితీ సంస్థ అధ్యక్షులు మల్లికేశ్వరరావు, దూరదర్శన్ మాజీ ప్రయోక్త ఓలేటి పార్వతీశం, నూతనంగా ఎన్నుకోబడిన రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఆచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# పతకాలు సాధించిన కిక్ బాక్సింగ్ జట్టు




**ఏయూ న్యూస్, మార్చి :** ఆల్ ఇండియా యూనివర్శిటి కిక్ బాక్సింగ్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పీవీ జీడీ ప్రసాదరెడ్డి అభినందించారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చాంబర్‌లో క్రీడాకారులు ఈ ప్రసంశలు అందుకున్నారు. ఇటీవల హరియాణలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో ఏయూ కిక్ బాక్సింగ్ జట్టు ప్రతిభ చూపించి పతకాలు సాధించింది. క్రీడాకారులు బి.అరిషిత గోల్డ్ మెడల్, మోహిత్, నరేష్ సిల్వర్ మెడల్, గణేష్, పృధ్వీరాజ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. క్రీడాకారులు ఏయూ వ్యాయామ విద్యా విభాగం నుంచి అందించిన సహాకారం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఎ. పల్లవి, జట్టు మేనేజర్ ఆనందబాలు, డాక్టర్ ఎల్బీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ వై.శ్రీనివాసరావు, కృష్ణా కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

# పలు పోటీల్లో వర్సిటీ క్రీడాకారులు ప్రతిభ

## ఇంటర్ వర్సిటీ పోటీలకు క్రీడా జట్టు ఎంపిక

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రాయూనివర్శిటి సెపక్‌తక్రా పురుషుల యూనివర్శిటి జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజిరల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి క్రీడాకారు లను అభినందించారు. జట్టు మేనేజర్ గా డాక్టర్ దిలీప్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భగా డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ సెపక్ తక్రా యూనివర్శిటి పోటీలు రాయల సీమ యూనివర్శిటీలో ఈనెల 17 నుంచి 20 వరకు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రా యూనివర్శిటి నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నా రని తెలిపారు. ఆది త్య డిగ్రీ కాలేజ్ నుంచి ఆల్ ఇండియా యూనివర్శిటి మెన్ జిమ్మాస్టిక్ట్స్ బిఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి వై.కిశోర్ ఎంపికయ్యారని విజయమోహన్ తెలిపారు. పంజాబ్ అమృతసర్ గురునానక్ యూనివర్శిటిలో ఈఎె 19 నుంచి 21 వరకు ఆల్ ఇండియా యూనివర్శిటి పురుషుల పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు కిషో విభాగం హెడ్ ఎ.పల్లవి అభినందించారు.



## మహిళల బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు అభినందన



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రా యూనివర్శిటీ మహిళా బాల్ బ్యాడ్మింటన్ జట్టును ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి సత్కరించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు చెన్నైలోని అన్నా యూనివర్శిటీలో జగరనున్న బ్యాడ్మింటన్ పోటీలలో ఈ జట్టు పాల్గొనుంది. ఇటీవల జరిగిన సౌత్ జోన్ పోటీల్లో విజయం సాధించిన ఈ జట్టు ఆల్ ఇండియా బాల్ బ్యాడ్మింటన్ పోటీలో సత్తా చాటనుంది. ఈ సందర్భంగా క్రీడాకారులకు ట్రాక్ సూట్‌లు, క్రీడా సామగ్రిని అందించారు. ఎయు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.పూర్తి సామర్థ్యంతో రాణించి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి టైటిల్ తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422